


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

మంగళవారం 24 ఫిబ్రవరి 2026 6 పేజీలు



## అందరి సహకారంతో
# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు
## - అధికారులను సత్కరించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అందరి సహకారంతో జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించామని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల ఎన్నికలు సాఫీగా ముగిసిన నేపథ్యంలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మున్సిపల్ కమిషనర్లను, ఎన్నికల విధులలో క్రియాశీలకంగా వ్యవహరించిన అధికారులను కలెక్టర్ సన్మానించారు. అధికారులు, సిబ్బంది అందరూ పరస్పర సమన్వయంతో కృషి చేసిన ఫలితంగా ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించుకోగలిగామని అన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఎ.ఓ ప్రశాంత్ పాల్గొనగా, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రవిబాబు, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ కమిషనర్లు జాదవ్ కృష్ణ, ఉమా మహేశ్వర్ రావు, గంగాధర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, రిటర్నింగ్ అధికారులు నర్సయ్య, జి.నరేష్, జే.బస్వంత్, హాఫీజుద్దీన్ లను కలెక్టర్ సత్కరించారు. కాగా, అధికారులు అందరు కలిసి జిల్లా ఎన్నికల అధికారి హోదాలో (మిగతా 2లో)





## కామారెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా
# బాధ్యతలు స్వీకరించిన ఇప్ప ఉమారాణి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరవేశారు. చైర్మన్‌గా ఇప్ప ఉమారాణి బాధ్యతలు స్వీకరించారు.కామారెడ్డి మున్సిపాలిటీలో సరికొత్త అధ్యాయం మొదలైంది. పట్టణ మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇప్ప ఉమారాణి సోమవారం అత్యంత వైభవంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ ముఖ్య అతిథులుగా హాజరై, నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని పునరుద్ఘాటించారు.ఆదర్శ పాలన



పట్టణాన్ని అవినీతికి తావులేకుండా, రాష్ట్రంలోనే ఒక మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం.గతంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని చూసే ప్రజలు నేడు ఈ పీఠాన్ని అప్పగించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధికి మారుపేరుగా నిలుపుతాం. సొంత గడ్డపై మమకారం: “కామారెడ్డి నా సొంత గడ్డ, ఇక్కడి ప్రతి గల్లీ సమస్య నాకు తెలుసు. నిధుల కొరత లేకుండా చూస్తూ, మౌలిక సదుపాయాల కల్పనలో పట్టణాన్ని అగ్రగామిగా నిలబెడతాం” అని ధీమా వ్యక్తం చేశారు.అభివృద్ధి పథంలో కామారెడ్డి: ఎంపీ సురేష్ షట్కర్ జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రజా పాలనలో భాగంగా ప్రజలకు (మిగతా 2లో)

# ఆగని చిరుత దాడులు..



## - ప్రాణాలు కోల్పోతున్న మూగజీవులు...
## - పరిహారం అందక నష్టపోతున్న యజమానులు..

**సూర్య నవీపేట్**

మండలంలో చిరుత పులుల సంచారం కలకలం రేపుతున్నది. జనవాసాలలోకి వచ్చి పశువులపై దాడులు చేస్తున్నాయి. తాజాగా అబ్బాపూర్ (ఎం) గ్రామంలో (మిగతా 2లో)

## 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్- 2026 మెడల్స్ సాధించిన
# సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం మరియు సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఫిబ్రవరి 16 నుండి 21 వరకు జరిగిన 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2026లో నిజామాబాద్ పోలీస్ విభాగానికి చెందిన సిబ్బంది అద్భుత ప్రతిభ కనబరిచి (మిగతా 2లో)

# తాగునీటి వృథా
## - నల్ల పైపులకు ట్యాప్‌లు బిగించని వైనం
## - పట్టించుకోని గ్రామపంచాయతీ యంత్రాంగం

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండలం హసకొత్తూర్ గ్రామంలో 4వ వార్డ్లో తాగునీరు వృథా అవుతున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు.అధికారుల నిర్లక్ష్యంతో నీరు మురికి కాలువ,రోడ్డు పాలవుతోంది.గ్రామంలో తాగునీటి సరఫరాకు నల్లా పైపులకు ట్యాప్‌లు బిగించడం పూర్తిగా మర్చిపోయారు.దీంతో తాగునీరు వృథాగా పోతోంది.ఎక్కడ చూసినా రోడ్డుపైనే నల్లా నీరు వృథా కనిపిస్తోంది.పలు కాలనీల్లో ఇప్పటికే నీటి సరఫరా సక్రమంగా లేదనీ,ఇలా రోజుకు వేలకు వేల లీటర్ల నీటిని ఇబ్బడి ముబ్బడిగా వృథా (మిగతా 2లో)





# తాగునీటి వృథా

(మొదటి పేజి తరువాయి)

చేస్తే కొన్నిరోజులకు భూగర్భజలాలు అడుగంటే ప్రమాదం చాలా ఉంది.ప్రతి రోజూ వేలాది లీటర్ల నీరు వృథా అవుతుండడంపై పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడి ఎయిర్ వాల్వ్ల వద్ద ట్యాప్ ఏర్పాటు చేస్తే నీటినీ వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని పలువురు కోరుతున్నారు.

**- త్రాగునీరు కలుషితం....**

గ్రామంలోని ప్రధాన మెయిన్ రోడ్డు పక్కన గల చిన్న మోరీ కాలువ నుండి మారుతీ నగర్ కాలనీకి వెళ్ళే పైపు లైన్ నుంచి కలుషితమైన తాగునీరూ సరఫరా అవుతోంది. పైపులైన్ల లీకేజీలు,గేట్ వాల్వుల వద్ద బురద గుంతగా మారి పిచ్చి మొక్కలు పెరిగి నీటి వనరులు మురికిగా మారుతున్నాయి.ఒకే ప్రధాన పైపు లైన్ గుండా మొత్తం 3 లీకేజీలు ఉన్నాయి.నెలలు గడుస్తున్నా ఈసమస్యను సంబంధిత అధికారులు పరిష్కారించడం లేదనీ గ్రామప్రజలు మండిపడుతున్నారు. ఈ నీరు త్రాగడం వలన ప్రజలకు జ్వరాలు,విరేచనాలు తదితర రోగాల బారిన పడే అవకాశం ఉందనీ ప్రజలు వాపోతున్నారు.తక్షణం అధికారులు స్పందించి చర్యలు తీసుకోకుంటే ప్రజల ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉంది.లిక్ అయిన పైపు లైన్ నుంచి నిరంతరం కలుషిత నీరు ప్రవహించడంతో రహదారి పూర్తిగా తడిసి బురదమయంగా మారింది.దీంతో వాహన దారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారు.లీకేజీ పైపు లైన్ లోకి మురికి కాలువల నుంచి నీరు చేరి కలుషితం అవుతున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి లీక్ అయిన పైపు లైన్లకు మరమ్మత్తులు చేయాలని,వృథాగా పోతున్న నీటిని నిలిపి వేసి ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించాలని గ్రామ ప్రజలు మరియు మారుతీ నగర్ కాలనీ వాసులు కోరుతున్నారు.

## కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ఇప్ప ఉమారాణి

(మొదటి పేజి తరువాయి)



అందుబాటులో ఉంటూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నూతన చైర్మన్కు సూచించారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి కనీస వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన పేర్కొన్నారు. కృతజ్ఞతలు తెలిపిన ఇప్ప ఉమారాణిమున్సిపల్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఇప్ప ఉమారాణి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి మరియు పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ కామారెడ్డిని సుందర నగరంగా తీర్చిదిద్దుతానని ఆమె ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ రాజా గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ కైలాస్ శ్రీనివాసరావు కామారెడ్డి పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు కాంగ్రెస్ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు ఎన్ఎస్ యు ఐ యువజన కాంగ్రెస్ నాయకులు వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు

(మొదటి పేజి తరువాయి)

మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు మార్గనిర్దేశం చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠిని ఘనంగా సన్మానించారు.

## 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్- 2026 మెడల్స్ సాధించిన సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్

(మొదటి పేజి తరువాయి)

మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన సిబ్బందిని నిజామాబాదు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మెడల్స్ అందజేస్తూ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధులతో పాటు క్రీడల్లోనూ రాణించి జిల్లా పోలీస్ శాఖకు పేరు తెచ్చినందుకు సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. వివిధ విభాగాలలో నిజామాబాదు పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పాల్గొన్న సిబ్బంది 4 గోల్డ్ మెడల్స్ , 7 సిల్వర్ మెడల్స్ , 9 బ్రోంజ్ మెడల్స్ సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు డీ.సీ.పీ (ఎ.ఆర్) రామచంద్రరావు మరియు పథకాలు సాధించిన పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఆగని చిరుత దాడులు..

(మొదటి పేజి తరువాయి)

సోమవారం తెల్లవారుజామున లేగ దూడ పై చిరుత పులి దాడి చేసింది. అటవీ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన బెల్లిడిగా అబ్బన్న అనే రైతు గ్రామ సమీపంలో ఉన్న తన పశువుల పాకలలో రెండు గేదెలు, మూడు లేగ దూడలను కట్టేసి ఉంచారు. సోమవారం ఉదయం రోజు మాదిరి పశువుల యజమాని పశువుల పాక వద్దకు వెళ్లగా ఆవు దూడ పై గుర్తు తెలియని జంతువు దాడి చేసి చంపి తిన్న ఆనవాళ్లను గుర్తించాడు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ కు తెలుపగా ఆయన అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అటవీ శాఖ అధికారులు సెక్షన్ ఆఫీసర్ జాహుర్ హుల్ హాక్, బీట్ ఆఫీసర్ సుధీర్ లు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి చిరుత పులి దాడిలో లేగ దూడ మృతి చెందినట్లు ధ్రువీకరించారు. చిరుత పులి సంచారంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. గత సంవత్సరం ఇదే నెలలో బాధితుడు చిరుత పులి దాడిలో రెండు లేగ దూడలను కోల్పోయాడని ఇప్పటికీ అటవీ శాఖ ద్వారా రావలసిన నష్టపరిహారం అందలేదని గ్రామస్తులు సానుభూతి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి అబ్బన్నకు రావలసిన నష్టపరిహారాన్ని అందించాలని కోరినారు. అనంతరం పశు వైద్య అధికారి నరేందర్ పంచనామ నిర్వహించారు. సెక్షన్ ఆఫీసర్ జహూర్ మాట్లాడుతూ. చిరుత పులి దాడి వల్లే లేగ దూడ మృతి చెందిందని, ఉన్నతాధికారుల అనుమతి తీసుకొని బోను ఏర్పాటు చేస్తామని, నష్టపరిహారాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని, పులి సంచారం నేపథ్యంలో ప్రజలు అత్యవసర పనులు ఉంటే తప్ప రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్ళకూడదని హెచ్చరించారు.



## గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం.

**- ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్.**

**సూర్య , నాగిరెడ్డి పేట్**

గ్రామీణాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. నూతనంగా ఎన్నికైన జీపీల వార్డు సభ్యులకు 5 రోజుల శిక్షణ కార్యక్ర మాన్ని సోమవారం మండల కేంద్రంలోని గోపాల్ పేట రైతువేధికలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... వార్డు మెంబర్లకు పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక మైన బాధ్యతలు కట్టబెట్టింద న్నారు. వార్డుల్లో సమస్యలు గుర్తించి పరిష్కరించడంలో చురుగ్గా వ్యవహరి ంచాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. పంచా యతీరాజ్ చట్టం, గ్రామసభల నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధి పథకాల అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వార్డు సభ్యులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. వార్డు సభ్యులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో మాస్టర్ ట్రైనర్స్, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఇసుక డంపులను తనిఖీ చేసిన తాహసిల్దార్

**సూర్య రెంజల్**



అక్రమంగా ఇసుక డంపులను ఏర్పాటు చేస్తున్నారని సమాచారం మేరకు తనిఖీ చేసినట్లు తాహసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని నీలా శివారులో మరియు బోధన్ మండలంలోని హంగర్ గా శివారులో అక్రమంగా ఇసుక డంపులను తనిఖీ చేసి బోధన్ తాహసిల్దార్ కు ఫోన్లో సమాచారం తెలిపినట్లు తాహసిల్దార్ పేర్కొన్నారు. ఇట్టి ఇసుకను రెంజల్ మండలంలోకి అక్రమంగా రవాణా చేపట్టినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ హెచ్చరించారు. ఇసుక అవసరం ఉన్నవారు మా ఇసుక యాప్ మొబైల్ అప్లికేషన్ ద్వారా ఇసుకను రవాణా చేసుకోవచ్చన్నారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## యువతి అదృశ్యం... కేసు నమోదు

**సూర్య రెంజల్**

మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతీ అదృశ్యం కేసు నమోదు అయినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే రెంజల్ మండల కేంద్రానికి చెందిన 21 సంవత్సరాల యువతి నిన్న 22 వ తేదీన నీలా లోని బంధువుల పెండ్లికి వెళ్లి తిరిగి రాకపోవడంతో, బంధువుల ఇండ్లలో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో, యువతి తల్లి లక్ష్మి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కేసును నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో మాచాపూర్ గ్రామంలో కడెం కుస్తీ పోటీలు

**- బహుమతి అందజేసిన సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోనీ మాచాపూర్ గ్రామం లో గౌడ సంఘం ఆధ్వర్యం సోమవారం కుస్తీ పోటీలను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు కుస్తీ పోటీలు,, శ్రీ రేణుకా ఎల్లమ్మ 15 వ వార్షికోత్సవం సందర్భంగా బోనాలు, కుస్తీ పోటీలు నిర్వహించారు ఈ కుస్తీ పోటీలలో గెలిచిన వారికి, వెండి కడెం మాచాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీని వాస్ గౌడ్ అందజేశారు ఈ కార్యక్రమంలో ,గౌడ సంగ సభ్యులు, యం రామనారాయణ గౌడ్, సంమేశ్వర్ గౌడ్,రమేష్ గౌడ్ ,, గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,



## చారిత్రక కట్టడాలపై విద్యార్థులకు అవగాహన

**సూర్యలింగంపేట్**

లింగంపేట్ మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఉన్న నాగన్న మెట్ల బావిని సోమవారం తలమడ్ల పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సందర్శించి పరిశీలించారు. పాఠశాలలో చదువుతున్న 6 వ తరగతి నుండి,9 వ తరగతి విద్యార్థులు చారిత్రక కట్టడమైన నాగన్న మెట్ల బావి అందాలను తిలకించి బావి విశిష్టత తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నాగన్న మెట్ల బావి చూడదగ్గ ప్రదేశమని ఐదంతస్తుల అద్భుత రాతి కట్టడమని అని వారు కొనియాడారు.నాగన్న బావిని సందర్శించిన వారు పాఠశాల ప్రధానో పాధ్యాయులు దోమ్మటి బిక్షపతి,ఉపాధ్యాయులు భగత్, చక్రపాణి, గౌరిశెట్టి, నారాయణ, ఆంజనేయులు,వంశీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పత్తి కొనుగోలు ప్రక్రియ గడవు పొడిగింపు

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో పత్తి సాగు చేసిన రైతుల సౌకర్యార్థం, CCI ద్వారా నిర్వహిస్తున్న పత్తి కొనుగోలు ప్రక్రియకు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. రైతులు తమ పత్తిని ఈ నెల ఫిబ్రవరి 27 లోపు సమీప కొనుగోలు కేంద్రాలలో విక్రయించవలసిందిగా కోరడమైనది. ఈ గడువు తర్వాత పత్తి కొనుగోళ్లకు మరే విధమైన పొడిగింపు ఉండదని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ పత్తిని నిర్ణీత గడువులోపు విక్రయించగలరని కలెక్టర్ తెలిపారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి 287వ జయంతి...

**సూర్య ఇందూర్**

తెలంగాణ విశ్వవిద్యాలయంలో సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన శ్రీ రామ్ రెడ్డి భూక్య, ఐపీఎస్ గారు సేవాలాల్ మహారాజ్ గురించి ఉద్దేశించి మాట్లాడారు అలాగే డ్రగ్స్ నిర్మూలించాలి, డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలని, డ్రగ్స్ పై యువతకు అవగాహన కల్పించారు. అదే సందర్భంలో, టీయూ వీసీ శ్రీ ప్రొఫెసర్ టి .యాదగిరిరావు సేవాలాల్ చూపించిన అడుగుజాడల్లో అందరూ నడవాలని, విద్యార్థుల్లో కూడా ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. శ్రీ ప్రొఫెసర్ యం. యాదగిరి గారు టీయూ రిజిస్టర్ సేవాలాల్ యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి అందరూ చాటాలని, ఆయన స్ఫూర్తితో విద్యార్థులందరూ మరింత ఉన్నంత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని విశ్వవిద్యాలయంలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది, బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఎంతో చైతన్యం పరిచిన చైతన్యవంతుడు గా చెప్పుకోవచ్చు అని



తెలియజేయవచ్చు. విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డాక్టర్ జి. రాంబాబు మాట్లాడుతూ బంజారా సమాజానికి ఆదర్శమూర్తిగా సేవాలాల్ మహారాజ్ నిలిచారు ఆయన మార్గంలో మీరం దరూ నడవాలని సూచించారు. పద్మశ్రీ సోమ్లాల్ నాయక్ బంజారా ప్రముఖ కవి బంజారా సమాజానికి భగవద్గీత తెలియాలనే ఉద్దేశంతో తెలుగు భాషలో బంజారా పలుకుబడిలో రాయడం జరిగింది. బంజారా ప్రజలకు ఇతిహాసాలు, పురాణాలు తెలుసుకోవాలని తెలిపారు. అలాగే (ఏక్ జాత్!! ఏక్ వాత్!! ఏక్ సాత్!! ) మాటలు తనే చెప్పానని అందరికి తెలియజేశారు. బంజారా ప్రవచనకర్త మరియు సింగర్ డాక్టర్ ఎస్పి నాయక్ గారు సేవాలాల్ మహారాజ్ పాటలు పాడారు. అలాగే బంజారా సమాజానికి ఉద్దేశించి మాట్లాడారు. బంజారా జాతికి చైతన్య పరచడానికి అందరూ ముందుకు రావాలని తెలియజేశారు. బంజారా విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగాలని కొనియాడారు. శివరాం మహారాజ్ ఆధ్వర్యంలో బోగ్ భండార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎస్సి/ ఎస్టి సెల్ డైరెక్టర్ డాక్టర్ జి. వాని మేడం అలాగే ఈ కార్యక్రమంలో ఎస్సీ/ ఎస్టీ సెల్ , బంజారా ఉద్యోగుల మరియు బంజారా విద్యార్థులు పాల్గొన్నారు. బంజారా ఉద్యోగులు డాక్టర్ కిరణ్ రాథోడ్, డాక్టర్ శాంతాబాయి, డాక్టర్ నాగరాజు నాయక్, మహావీర్ నాయక్, ప్రవీణ్ నాయక్, డాక్టర్ భీకోజీ నాయక్, డాక్టర్ రవీందర్ నాయక్, బబ్లు నాయక్, జాదవ్ నరేష్ , బంజారా టీచింగ్ అండ్ టీచింగ్ స్టాఫ్స్, ఫ్యాకల్టీస్, అలాగే బంజారా విద్యార్థులు ఏబీవీపీ ప్రెసిడెంట్ జాదవ్ పృథ్విరాజ్, యువ కవి, రచయిత జటావత్ రాజు నాయక్, శివ నాయక్, రాము రాథోడ్, సంజయ్ నాయక్, కృష్ణ నాయక్, శివరాం నాయక్, జీలు నాయక్, నరేందర్ నాయక్, దేవేందర్ నాయక్, అలాగే బంజారా విద్యార్థులు అందరూ కలిసికట్టుగా కలిసిమెలిసి ఘనంగా సేవాలాల్ జయంతిని విశ్వవిద్యాలయంలో జరుపుకున్నారు.

## సీఎం కప్ సెపక్ తక్రా టోర్నమెంట్ లో మహిళా ల జట్టు విజయకేతనం

**సూర్య ఇందూర్**



ఈ నెల 21,22 తేదీలలో వనపర్తి లో జరిగిన సీఎం కప్ టోర్నమెంట్ లో నిజామాబాదు మహిళా ల జట్టు మొదటి స్థానం సాధించి విజయ కేతనం ఎగురా వేసింది. జిల్లా జట్టు లీగ్ లో భూపాలపల్లి, జనగామ, మంచిర్యాల ల పై విజయం సాధించి క్వాటర్ ఫైనల్ చేరుకుంది. క్వాటర్ ఫైనల్ లో ఖమ్మం పై సునయసాముగా విజయం సాధించి సెమీ ఫైనల్ చేరుకుంది. సెమీస్ లో నల్గొండ పై విజయం సాధించి ఫైనల్ చేరుకీంది. ఫైనల్లో కామారెడ్డి పై ( 2-0 ) రెండు సెట్ల లో విజయం సాధించి బంగారు పథకం సాధించింది. ఈ టోర్నమెంట్ లో రిక్కీ రెడ్డి, లక్కీ రెడ్డి, అవనిక, అన్నారెడ్డి ల సమిష్టి ప్రతిభ తో టోర్నమెంట్ లో సునయస విజయం సాధించ్చిందని కోచ్ మరియు సెపక్ తక్రా జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాధరి సంజీవ్ రెడ్డి తెలిపారు. జిల్లా జట్టు విజయం పట్ల జిల్లా క్రీడా సంస్థ అధికారి క్రీడాకారుల కు, కోచ్ కు అభినందనలు తెలియచేసారు. అలాగే జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ అంద్యాల లింగన్న పలు క్రీడా సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం లో రాష్ట్ర సెపక్ తక్రా అధ్యక్షు, కార్యదర్శులు సురేష్, రిక్క శ్రీనివాసరెడ్డి డి.వై.ఎస్ ఓ సాగర్, సెపక్ తక్రా అంతర్జాతీయ క్రీడాకారుడు వికెష్ చేతుల మీదుగా మెమంటో అందుకొన్నారు.

## అత్యవసర సమయంలో ముందుకొచ్చిన బంధం ప్రవీణ్

**- 64వ సారి రక్తదానం**

**సూర్య రాజంపేట**



రాజంపేట్ గ్రామానికి చెందిన కుమ్మరి నీరజకు అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో సోమవారం బంధం ప్రవీణ్ స్పందించి రక్తదానం చేశారు. ఇది ఆయన చేసిన 64వ రక్తదానం కావడం విశేషం. అవసర సమయంలో వెంటనే ముందుకు వచ్చి సహాయం చేయడంతో కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం ప్రాణాలను కాపాడే మహాదానం అని ప్రవీణ్ తెలిపారు. యువత సామాజిక బాధ్యతతో ముందు కు వచ్చి రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానికులు ఆయన సేవాస్ఫూర్తిని అభినందించారు.

## ఆ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు అందరికీ ఆదర్శం

**-ఉపాధ్యాయుని అభినందించిన విద్యార్థుల తల్లిదండ్రులు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో హిందీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న. చింతల లింగం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు పాఠశాలలో విద్యార్థులు పాఠశాలకు రాకుండా ఇంటి దగ్గరనే ఉండడం మరియు ఆడుకోవడం చేస్తున్నారు భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చింతల లింగం. పాఠశాలకు రాని విద్యార్థుల ఇంటికి వెళ్లి వాళ్ల తల్లిదండ్రులకు పిల్లలకు పాఠశాల పై అవగాహన పెంచి మరియు పాఠశాలకు రాని పిల్లలను బడికి పంపాలని ఆయన విద్యార్థి తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా భూంపల్లి పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు చింతల లింగం మాట్లాడుతూ తల్లిదండ్రులు. వారి పిల్లలను పాఠశాలకు ప్రతిరోజు పంపాలని. విద్యార్థుల తల్లిదండ్రులకు చక్కగా వివరించి చెప్పిన భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయుడు చింతల లింగం. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ హిందీ ఉపాధ్యాయుడు చింతల లింగం.కు మా పిల్లలపై తనకున్న ప్రేమకు అభినందనలు తెలుపుతున్నారు. ఉపాధ్యాయులు అంటే పాఠశాలకు వచ్చాం అంటే వచ్చాం పోయామంటే పోయాం అన్నట్టు ఉంటారు. కానీ భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ హిందీ ఉపాధ్యాయుడు చింతల లింగం రోజు పాఠశాలకు వస్తూ పాఠశాలకు రాని పిల్లలను ఇంటింటికి వెళ్లి తన బైక్ పై పాఠశాలకు తీసుక వెళ్లడం జరుగుతుంది. అంతేకాకుండా పిల్లలకు తల్లిదండ్రుల కన్నా పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు చింతల లింగం పిల్లలపై ప్రేమ చూపెట్టడం పట్ల గ్రామ ప్రజలు మరియు పిల్లల తల్లిదండ్రులు హిందీ ఉపాధ్యాయుడు చింతల లింగం ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## అపెక్స్ లో న్యూ హారిజోన్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య బాల్కొండ /ముప్కాల్**




అపెక్స్ ఏడ్యుకేషన్ వారు నిర్వహించిన ఓలంపియాడ్ నేషనల్ లెవెల్ కాంపిటిషన్ లో ముప్కాల్ మండలం లోని న్యూ హారిజోన్స్ స్కూల్ విద్యార్థులైన సన ఫాతిమా రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంక్, శ్రీహన్ జోనల్ లెవెల్ లో ఫస్ట్ ర్యాంక్, సృజన్ జోనల్ లెవల్ లో మూడవ ర్యాంక్ సాధించినందుకు స్టేట్ లెవెల్ లో న్యూ హారిజోన్స్ పాఠశాలను బెస్ట్ స్కూల్ అవార్డు కు ఎంపిక చేయడం జరిగింది. అందుకు గాను పాఠశాల యాజమాన్యం కూడా విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు .

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని ఆర్గొండ, బస్వన్నపల్లి, అన్నారం, కొండాపూర్, గుండారం గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు 10 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేసినట్లు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి తెలిపారు. ఈ సహాయం అవసరమైన కుటుంబాలకు ఉపశమనం కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల కష్టకాలంలో ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్టాపూర్ ఎస్ఎస్ సీ పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. విద్యే మన ఆయుధం అదే మన బలం.విద్యార్థుల భవిష్యత్తుకు తోడుగా నిలిచే ప్రయత్నం కొనసాగుతుంది అన్నారు. స్థానిక సర్పంచ్ సట్ల ప్రవీణ్‌తో పాటు గంగ మల్లు, గంగాధర్, పవన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## వైయస్ జగన్ యువసేన ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నుల పంపిణీ

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జగన్ యువసేన ఆధ్వర్యంలో ఉప్లూర్ గ్రామానికి చెందిన అవారి సుభాష్ నాయకత్వంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ ను, పెన్నులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25 నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులై కళాశాలకు, తల్లిదండ్రులకు, కమ్మర్ పల్లి మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పేర్కొన్నారు. అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరానికి కళాశాలకు 20 డ్యూయల్ డెస్క్ బెంచ్ లు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగన్ యువసేన నాయకులు, రాజకుమార్, దిలీప్ , మహేష్, అనిరుద్, అఖిలేష్, చోటు, నితీష్, అజయ్, రాజేష్, సాయి తేజ ,అరవింద్ ,సందీప్, అక్షయ్ పాల్గొన్నారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నుల వితరణ చేసినందుకు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మధు కుమార్, అధ్యాపకులు వైష్ణవి, వెంకటేష్, గంగాధర్, గంగారాం మహేందర్, శ్రీహరి, మురళీకృష్ణ,ఆనంద్ , అనుదీప్ స్వాతి,సుమతి , హర్షిత,కృతజ్ఞతలు తెలిపారు.

## మాతృ హృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రంలోని మాతృదేవో ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానాన్ని సోమవారం నందిని హరీష్ గౌడ్ లు పంపిణీ చేశారు. ఎస్సారెస్పీ ఆనుకొని ఉన్న ఇటుక బట్టి ల కు అన్నదానాన్ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్స గౌడ్, భూమేశ్వర్ ,సతీశ్, రమేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 24 ఫిబ్రవరి 2026

# సవాల్ చేసి తోకముడిచిన ఎమ్మెల్యే

**- రాజీనామా డ్రామాను బట్టబయలు చేసాం -ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్**

సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి



ఆధారాలతో రండి.. కలెక్టర్ ముందే తేల్చుకుందాం.. అవినీతి నిరూపిస్తే రాజీనామా చేస్తా" అంటూ ప్రగల్భాలు పలికిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, తీరా సమయం వచ్చేసరికి చర్చకు భయపడి పారిపోయారని ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.సోమవారం కలెక్టరేట్ వేదికగా జరిగిన హైడ్రామా ఎమ్మెల్యే అసలు రంగును బయటపెట్టిందని ఆయన విమర్శించారు.

**కలెక్టర్ షాక్:** అసలు సమయమే తీసుకోలేదట ఎమ్మెల్యే విసిరిన సవాల్‌ను స్వీకరిస్తూ పూర్తి ఆధారాలతో కలెక్టరేట్‌కు చేరుకున్న కాంగ్రెస్ నాయకులకు విస్తుపోయే నిజాలు తెలిశాయన్నారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ.. "మేము ఆధారాలతో కలెక్టర్ వద్దకు వెళ్తే, ఆయన ఆశ్చర్యపోయారు. ఎమ్మెల్యే చర్చ కోసం తన వద్ద ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోలేదని, కేవలం ఒక వినతిపత్రం ఇచ్చి వెళ్ళిపోయారని కలెక్టర్ స్పష్టం చేశారు" అని తెలిపారు.సవాల్ విసరడం.. చర్చ సమయానికి తోకముడవడం ఎమ్మెల్యేకు అలవాటుగా మారింది.ఇది ఆయన అభద్రతా భావానికి పరాకాష్ట అని అన్నారు.ఆర్టీఐ (RTI) వెనుక 40 రోజుల స్కెచ్! ఎమ్మెల్యే తెలివిగా ఆర్టీఐ అప్లికేషన్ అస్త్రంగా వాడుకుంటున్నారని సందీప్ మండిపడ్డారు.తప్పించుకునే ఎత్తుగడ: ఆర్టీఐ సమాచారానికి 40 రోజుల గడువు ఉంటుందని, ఆ లోపు ప్రజల దృష్టి మళ్ళించి తప్పించుకోవచ్చని ఎమ్మెల్యే ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు.

**ఉలుకెందుకు:** అవినీతి చేయనప్పుడు చర్చకు రాకుండా, కలెక్టర్ సమయం తీసుకోకుండా ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. రాజీనామాకు సిద్ధంగా ఉండు.. వదిలిపెట్టే ప్రసక్తి లేదు!ఎమ్మెల్యే అవినీతి చిట్టా తమ వద్ద సిద్ధంగా ఉందని, ఆయన రాజీనామా చేసే వరకు పోరాటం ఆపబోమని సందీప్ హెచ్చరించారు.

**జేఏసీ ఏర్పాటు:** విద్యార్థి సంఘాలు, మేధావులు, కుల సంఘాలను ఏకం చేసి భారీ స్థాయిలో జేఏసీ (JAC)ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి గల్లీలో ఎమ్మెల్యే అవినీతిని ఎండగడతాం.మాట తప్పిన ఎమ్మెల్యేకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, ఆయన పతనం మొదలైందని వ్యాఖ్యానించారు.వినతిపత్రాల పేరుతో కాలయాపన చేస్తూ, సవాల్ చేసి పారిపోవడం రమణారెడ్డి నైజమని, త్వరలోనే ఆయన అవినీతి బండారాన్ని ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచుతామని కాంగ్రెస్ శ్రేణులు స్పష్టం చేశాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఎస్ఎస్ సీ పరీక్షల్లో మండల టాపర్ గా ఉత్తీర్ణత సాధిస్తే

**- పది వేల రూ"ల నగదు బహుమతి**

సూర్య బాల్కొండ / మెండోరా



మెండోరా మండలంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే 10వ తరగతి విద్యార్థి-విద్యార్థునులకు గొప్ప అవకాశం. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడుతూ మార్చి 14వ తేది నుండి ఏప్రిల్ 13వ తేదీ వరకు జరిగే బోర్డు పరిక్షలల్లో ఉత్తీర్ణత సాధించి మెండోరా మండలంలో టాపర్ గా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతిగా పది వేల రూపాయల ఆర్థిక సహాయం తన సొంత రూపాయల నుండి ఇస్తానని మెండోరా సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ ప్రకటించారు. అంతే కాకుండ 10వ తరగతి విద్యార్థులందరికి పరీక్షల్లో అవసరమగు సామాగ్రిని మొత్తం ఉచితంగా అందిస్తానాని సర్పంచ్ హామీ ఇచ్చారు. పరీక్షల సమయం దగ్గర పడటంతో ప్రతి ఒక్కరు పరీక్షలలో విజయం కొరకు కష్టపడి ఇప్పటి నుండే ప్రిపేర్ కావాలని మెండోరా మండలంలో టాపర్ నిలవాలని ఆయన విద్యార్థులను కోరారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

సూర్య- బిక్కనూర్



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు వివరించారు. సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి శ్యాంకు వివరించారు. పలు సమస్యలపై గ్రామ పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసి, వచ్చే గ్రామసభ వరకు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉప సర్పంచ్ వినోద్ గౌడ్, డిసిసిబి మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నాగర్తీ రమేష్ రెడ్డి, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, అఖిలపక్ష నాయకులు గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో జాబ్ మేళా

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

కామారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగములు కల్పించేందుకు గాను ఈ నెల 24వ తేదీన మంగళవారం రోజున ఉదయం 10:30 కు నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జాబ్ మేళా నిర్వహించబడుతుందని జిల్లా ఉపాధి కల్పనాధికారి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మొదటి అంతస్తు లో గల 121 రూమ్ నంబర్లు జిల్లా ఉపాధి కల్పనాధి కార్యాలయం నందు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు బజాజ్ అలియాంజ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో ఖాళీలు ఉన్నవని ఆయన తెలిపారు. విద్యాహరతలు ఏదైనా డిగ్రీ చదివిన వారు ఈ ఉద్యోగానికి అర్హులని వయసు 20 నుండి 30 సంవత్సరాల లోపు ఉండవలెనని ఆయన అన్నారు. ఈ ఉద్యోగానికి వేతనము 12 వేల నుండి 15 వేల వరకు ఉంటుందని ఇట్టి ఉద్యోగాలకు ఎంపికకు జాబ్ మేళాలో నిర్వహించబడును.నిరుద్యోగ యువతీ యువకులు అర్హులు ఈ జాబ్ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యేవారు రెండు సెట్ల బయోడేటా తో పాటు విద్యారత సర్టిఫికెట్లు మరియు ఆధార్ కార్డుతో ఫోటోలతో హాజరుకావాలని సూచించారు మరింత సమాచారం కొరకు 8374897054, 630574 3423 అనే ఫోన్ నెంబర్లను సంప్రదించి తగిన సమాచారం తెలుసుకోవలసిందిగా కోరుచున్నారు.

## కమిషనర్‌ను అభినందించిన కలెక్టర్

సూర్య బోధన్



బోధన్‌లో మునిసిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించినందుకు మునిసిపల్ కమిషనర్ జాదవ్ కష్ణను నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించడంలో కమిషనర్ చేసిన క షిని కలెక్టర్ ప్రశంసించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న అధికారుల సమన్వయం, క్రమశిక్షణతో కూడిన చర్యలు, ప్రజల సహకారం వల్ల ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయన్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు ప్రారంభం

సూర్య- బిక్కనూర్



మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో సోమవారం మండలంలోని వార్డు సభ్యులకు శిక్షణ తరగతులను ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి ప్రారంభించారు. శిక్షణ తరగతులు ఐదు రోజులపాటు కొనసాగుతాయని చెప్పారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు చేయవలసిన పనులు, ఇతర అధికారాలు, వార్డు పరిధిలో గల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు

## ఓటీఆర్ గడువు పొడగించాలి

**- గడ్డం సంపత్**

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ కోసం ప్రవేశపెట్టిన ఓటీఆర్ విధానం అప్ డేట్ గడువును పొడగించాలని తెలంగాణ మాదిగ విద్యార్థి ఉద్యమ నాయకుడు గడ్డం సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసే ప్రభుత్వ ఉద్యోగాలకు ఓటీఆర్ లో పొందుపరిచే ధ్రువపత్రాలనే ప్రామాణికంగా తీసుకుంటామని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. గతంలో వన టైం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు ఇప్పుడు ఇతర అదనపు అర్హతలు పొంది ఉంటే వాటిని సైతం కొత్తగా అప్ డేట్ చేసుకోవాలని ఇప్పుడు చేసిన వివరాల ఆదారంగానే టీజీపీఎస్సీ ద్వారా భర్తీ చేసే ఉద్యోగాలకు అర్హులుగా గుర్తిస్తామని తెలిపింది. మరోవైపు కుల ధృవీకరణ, ఇతర సర్టిఫికెట్లను అప్ లోడ్ చేయాలని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. అయితే ఇటీవల ఎస్సీ వర్గీకరణ జరిగిన తరువాత కుల ధృవీకరణలో ఎస్సీ జాబితాలో మూడు గ్రూపులుగా విభజించారు. కుల ధృవీకరణ సర్టిఫికెట్లు ఈడబ్ల్యుఎస్, క్రిమిలేయర్, నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్లు జారీ చేయడంలోనూ కొంత ఆలస్యం అవుతుంది. అలాగే టీజీపీఎస్సీ వెబ్ సైట్ సాంకేతిక సమస్యల వల్ల సరిగా పని చేయకపోవడం లాంటి కారణాలు ఉత్పన్నం అవుతున్న సందర్భంగా ఈ నెల 25గా ఉన్న ఓటీఆర్ గడువును పొడగించాలన్నారు. కనీసం ఇంకో పదిహేను రోజులు గడువు పొడగించాలని తెలిపారు. మార్చి 15 వరకు గడువు పెంచితే నిరుద్యోగ అభ్యర్థులు అందరూ సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఓటీఆర్ అప్ డేట్ గడువు రెండు రోజుల్లో ముగుస్తుందనే ఆలోచనలతో అయోమయంలో పడుతున్నారని మరోసారి టీజీపీఎస్సీ ఆలోచించి గడువు పెంచాలని కోరారు.

## శివాజీ విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలి

సూర్య రెంజల్



మండలంలోని సాటాపూర్ గ్రామంలో శివాజీ విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని శివాజీ యూత్ కమిటీ సభ్యులు, యువకులు, సర్పంచ్ లచ్చ వార్ సుహాసిని కి మరియు పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ కి వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయానికి శివాజీ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ యువకులు భారీ ఎత్తున తరలివచ్చి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని గ్రామంలో కేటాయించాలని వినతి పత్రాన్ని సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు గోపికృష్ణ, శివాజీ యూత్ సభ్యులు సంతోష్, భూమేష్, శివాజీ యూత్ సభ్యులు, యువత తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ కండువ కప్పుకున్న సర్పంచ్

సూర్య మోపాల్

మోపాల్ మండలం లోని కులాస్ పూర్ గ్రామ సర్పంచ్ జనార్దన్ రెడ్డి ఏఎంసీ ఛైర్మెన్ ముప్ప గంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే డా. భూపతిరెడ్డి రూరల్ క్యాంపు కార్యాలయం లో సర్పంచ్ కి కండువా వేసి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను దత్తత తీసుకున్న కులాస్ పూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల మైనార్టీ అధ్యక్షుడు హమీద్, మాజీ సొసైటి ఛైర్మెన్ మోహన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై భద్రతా అవగాహన సదస్సు

సూర్య బాల్కొండ /మెండోరా



మెండోరా మండలంలో పోచంపాడు ఎక్స్ రోడ్ ఎన్ హెచ్ 44 హైవే రోడ్ వద్ద మెండోరా పోలీసులు రోడ్ ప్రమాదాల ప్రణాళిక లో భాగంగా రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. వాహనదారులు రోడ్ నియమాలు పాటించాలని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, రోడ్డులో కుడివైపు నుండే ఓవర్టేక్ చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని కోరారు,మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా,రూల్స్ పాటించకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ తెలిపారు,ఈ కార్యక్రమంలో మెండోరా ఎస్ ఐ సుహాసిని మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్నం వేసిన 48 గంటల్లోనే కటకటాల్లోకి..

**-ఎల్లారెడ్డి పోలీసుల మెరుపు దర్యాప్తు**
**-దొంగిలించిన వెండి, బంగారు ఆభరణాలు, నగదు రికవరీ.. కిలాడీ దొంగల జంట అరెస్ట్**
**-రిమాండ్ కు తరలింపు -ఎల్లారెడ్డి పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర.**
**-వివరాలు వెల్లడించిన ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రాజారెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి మండలంలోని లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన మెరుగు నిర్మల, భర్త: సతీష్ కుమార్, వయస్సు 35 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం, 20.02.2026 న తాను కొత్తగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కొరకు తన ఇంటిలో ఇనుప పెట్టెలో దాచిన వెండి ఆభరణాలు సుమారు 40 తులాలు ,6 గ్రాముల బంగారు ఆభరణాలు సుమారు రూ. 2,16,000/- నగదు ను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి సమయంలో ఇంట్లో ప్రవేశించి, ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు, నగదు దాచిన ఇనుప పెట్టెను దొంగలించినారు. దాంతో స్థానిక ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర ఐపిఎస్ ఆదేశాల మేరకు యెల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస రావు పర్యవేక్షణలో ప్రత్యేకంగా రెండు పోలీస్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందనీ . దర్యాప్తు లో భాగంగా సంఘటన స్థలాన్ని పరిశీలించి, అందుబాటులో ఉన్న సీసీటీవీ దృశ్యాలను సేకరించి, సాంకేతిక ఆధారాలను విశ్లేషించడం జరిగిందనీ. ఆభరణాలను అమ్మడానికి ఎల్లారెడ్డి పట్టణంలోని ఒక గోల్డ్ షాప్‌కు వచ్చిన వ్యక్తులను అనుమానాస్పదంగా గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు .అరెస్టు చేసిన నిందితులు 1 పుర్రా మమత (భర్త: సాయిలు, వయస్సు: 35 సం; నివాసం: లింగారెడ్డిపేట్ గ్రామం, ఎల్లారెడ్డి మండలం 2 పుర్రా సాయిలు (తండ్రి: పరవయ్య, వయస్సు: 50 సం: నివాసం: లింగారెడ్డిపేట్ గ్రామం, ఎల్లారెడ్డి మండలం నిందితులను దొంగతనం జరిగిన 48 గంటలలోపు అరెస్టు చేసి, దొంగిలించిన ఆస్తిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్. డి .రాజారెడ్డి సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వివరాలను తెలియజేస్తూ
1.కాళ్ల కడియాలు – సుమారు 40 తులాలు 2. కాళ్ల పట్ట గొలుసులు సుమారు 25 తులాలు 2.ఒక జత బంగారు కమ్మ బుట్టలు సుమారు 6 గ్రాములు 3 బంగారు మాటీలు సుమారు 3 గ్రాములు 4.రెండు వెండి ఉంగరాలు సుమారు 1 తులం 5. నగదు రూ.40,000/-
ఈ కేసును ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రాజారెడ్డి, ఎస్సై బొజ్జా.మహేష్ సిబ్బంది సమర్థవంతంగా విచారించి, సీసీటీవీ ఇతర సాంకేతిక ఆధారాల ఆధారంగా వేగంగా ఛేదించారు. కేసును విజయవంతంగా ఛేదించిన పోలీస్ బృందాన్ని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

## ప్రజావాణికి 107 ఫిర్యాదులు

**సూర్య ఇందూర్**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 107 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నేమ్ బోర్డు వితరణ

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మండలంలోని చీనూరు గ్రామానికి చెందిన మండల బిజెపి నాయకురాలు కొండమీరా తాయి సోమవారం పదివేల రూపాయలతో కాలేజ్ నేమ్ బోర్డ్, స్వతంత్ర సమరయోధుల ఫోటోలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి పరీక్షల్లో అత్యధిక మార్కులు సంపాదించి ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం లలో అత్యధిక మార్కులు సాధించి టాపర్ గా నిలిచిన విద్యార్థులకు 5 వేల రూపాయల చొప్పున బహుమతులను అందజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ కొండ మీరా తాయి ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిడి సబ్బాత్ కృష్ణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

**సూర్య- బిక్కనూర్**



ఇటీవల పూణేలో నిర్వహించిన అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి జిజ్ఞాస సైన్స్ ఫెయిర్ లో మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆదర్శ్, విశ్వక్ రాజ్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు, వారి అభివృద్ధికి కృషిచేసిన ఉపాధ్యాయుడు తమ్మల రాజు లను సోమవారం జిల్లా కేంద్రంలోజిల్లా విద్యాధికారి రాజు మేమంటో అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాజు మాట్లాడుతూ జాతీయ వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించడం జిల్లాకు గర్వకారణమని, సైన్స్ పట్ల ఆసక్తి మరియు పరిశోధనాత్మక దృక్పథం పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిద్ధి రామ్ రెడ్డి, ఫోరమ్ ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి,కార్యదర్శి సదాశివుడు,సెక్టోరియల్ ఆఫీసర్స్ వేణుశర్మ,రమణ, నాగవేందర్,భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రవీణ్, శ్రీనివాస్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్డ్ సర్వేయర్లకు సర్టిఫికెట్లు అందజేసిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



విజయవంతంగా శిక్షణ పూర్తి చేసు కున్న 46 మంది లైసెన్స్డ్ సర్వే యర్లకు కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం సమీకృత జిల్లా కార్యా లయాల సముదాయంలో సర్టిఫి కెట్లను అందజేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ సర్వేయర్ల కొరతను అధిగమించేందుకు లైసెన్స్డ్ సర్వేయర్లకు ప్రభుత్వం శిక్షణ ఇప్పించి, వారి సేవలను వినియో గించుకునేలా చర్యలు తీసుకుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని లైసెన్సుడ్ సర్వేయర్లు బాధ్యతాయుతంగా సేవలు అందించాలని సూచిం చారు. ఎలాంటి అవినీతి ఆరోపణలకు తావు లేకుండా నిజాయితీగా సర్వే నివేదికలు సమర్పించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలు జరగకుండా సమిష్ఠ కృషి

**-సీఐ శ్రీనివాస్**

**సూర్య నవీపేట్**



ఇటీవల మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో వ్యవసాయ క్షేత్రాలలో ఉన్నటువంటి ట్రాన్స్ ఫార్మర్ ల చోరీలు తరచుగా జరుగుతూ వస్తున్నాయి.ఈ సందర్భంగా నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ అప్రమత్తమయ్యారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సీఐ విద్యుత్ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ట్రాన్స్ఫార్మర్ల దొంగతనానికి పాల్పడుతున్న దుండగులను పట్టుకోవడానికి మూడు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మా పోలీస్ బృందాలతో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది మరియు రైతులు గస్తీ తిరగవలసిందిగా సూచించారు.తొందరలోనే దొంగతనానికి పాల్పడుతున్న దుండగులను పట్టుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం వ్యవసాయ క్షేత్రాలలో చోరీకి గురైన ట్రాన్స్ఫార్మర్స్ ను ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. డిఈ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ. ట్రాన్స్ ఫార్మర్స్ ట్యాంక్ కవర్ ఓపెన్ కాకుండా ఉండేందుకు ఇనుప కంచ ఏర్పాటు చేసి ధ్వంసం కాకుండా ఉండే విధంగా చర్యలు చేపడతామని సూచనప్రాయంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్, నవీపేట్ ఏఈ ఆనంద్ కుమార్, జన్నెపల్లి ఏఈ శ్రీనివాస్, రూరల్ ఏఈ శంకర్ పాల్గొన్నారు.

## జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పై రైతులకు అవగాహన కార్యక్రమం

**- ఇన్చార్జి ఏవో ఆచరిత**

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి గ్రామపంచాయతీ వద్ద రైతులకు సోమవారం జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పై సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి ఆచరిత మాట్లాడుతూ రైతులు సేంద్రియ వ్యవసాయం పైన మొగ్గు చూపాలని తెలిపారు రైతులు అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడుతున్నారని రసాయన వీరుల వాడకాన్ని రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని తెలిపారు పశువుల ఎరువు పచ్చిరొట్ట ఎరువులు వేసుకొని భూమిలో కలియ దున్నలని తెలిపారు అదేవిధంగా ఏదైనా పురుగు గాని తెగులుగానీ ఆశించినచో పురుగుమందులు వాడకుండా వేప కషాయము జీవామృతము పంటల పైన పిచికారి చేసుకోవాలని తెలిపారు అదేవిధంగా రైతులు భూసార పరీక్షలు చేయించుకొని దాని ఆధారంగా రసాయన ఎరువులు వాడుకోవాలని తెలిపారు అదేవిధంగా రైతులకు భూసార పరీక్ష ఫలితాల కార్డులు అందజేసారు ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ బుజ్జన్న గారి అనసూయ గంగారెడ్డి మాజీ సర్పంచులు మహమ్మద్ అలీ, గోలి వసంతం, కిష్టారెడ్డి ఉప సర్పంచ్ గంగమని శ్యామ్ రావు రైతులు రాములు సంజీవరెడ్డి, నరసింహారెడ్డి ,సాయ గౌడ్, ఏఈఓ రాజా గౌడ్, సి ఆర్ పి లు మమత ,యాదమ్మ, పాల్గొన్నారు

# న్యాయవాదిపై దాడి చేసిన గుండాలను అరెస్టు చేయాలిచేయాలి

**సూర్య ఇందూర్**

బోధన్ బార్ అసోసియేషన్ లో ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవాది జి. కళ్యాణి పై ఆదివారం రోజు రుద్రూర్ లో గుండాల దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ పేర్కొన్నారు. జరిగిన దాడిని న్యాయవాది రుద్రూర్ పోలీస్ స్టేషన్లో వెంటనే ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పూర్తిగా నిర్లక్ష్యం వహించడం ఇంతవరకు దుండగులను అరెస్ట్ చేయకుండా కు ఉదాసీన వైఖరి అవలంబించడం శోషణీయం అని పేర్కొన్నారు రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న ఇలాంటి విషయాలు హింసాత్మక దాడులు ప్రజాస్వామ్య వ్యవస్థకు, న్యాయవ్యవస్థకు సవాల్‌గా మారుతున్నాయి. ఈ మహిళా న్యాయవాదిపై పాల్పడ్డ దుండగులను వెంటనే గుర్తించి, హత్యాయత్నం కింద కేసులు నమోదు చేసి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకొని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు పోలీస్ శాఖనున్యాయవాది పరిషత్ డిమాండ్ చేస్తోంది ప్రజాస్వామ్య వ్యవస్థ న్యాయవాదులు సేవా దృక్పథంతో నిర్వహిస్తున్న ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా



న్యాయవాదులపై దాడులు హత్యలు పెరిగిపోవడని తీవ్రంగా పరిగణిస్తున్నట్టు న్యాయ వ్యవస్థ రక్షణకై ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకుని న్యాయవాద ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు , న్యాయవాది కళ్యాణి పై దాడి చేసిన గుండాలను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఉద్యమిస్తారని ఆయన హెచ్చరించారు.

# ఎమ్మెల్యే కేవీఆర్‌పై చేసిన ఆరోపణలు నిరూపించాలి

## - ఎంపీ డీకే అరుణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇద్దరు పార్టీ అధినేతలను ఓడించిన కామారెడ్డి ఎమ్మెల్యే కె.వి.ఆర్ పై చేసిన ఆరోపణలను నిరూపించాలని లేనిపక్షంలో ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని ఎంపీ డీకే అరుణ అన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ ్డిపైచేసిన ఆరోపణలు నిరూపించాలని, లేకపోతే ముక్కు నేలకు రాసి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎంపీ డీకే అరుణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డిని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇద్దరు సీఎంలను ఓడించి జాయింట్ కిల్లర్?గా పేరు తెచ్చుకుని అభివృద్ధి కోసం నిజాయితీగా ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డిపై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. అధికారిక కార్యక్రమాలకు సమాచారం ఇవ్వకపోవడం, ప్రొటోకాల్ పాటించకపోవడం, మంత్రులు వచ్చి కార్యక్రమాలు చేసుకుంటూ పోవడం.. కక్షసాధింపు చర్యల్లో భాగమేనన్నారు. ఇదంతా సీఎం పన్నిన కుతంత్రం అని పేర్కొన్నారు. 9సార్లు పోటీచేసి ఏడుసార్లు ఓడిపోయి రెండుసార్లు మాత్రమే గెలిచిన షబ్బీర్ అలీ ఎమ్మెల్యే ఇంటిపై దాడికి పురమాయించి లేనిపోని ఆరోపణలతో ఎమ్మెల్యేకు మచ్చ తెచ్చే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఆరోపణలను రుజువు చేసేందుకు కలెక్టర్ కార్యాలయానికి




రమ్మని ఎమ్మెల్యే సవాల్ చేస్తే అధికారంలో ఉండి కూడా ఎందుకు రుజువు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. ఆరోపణలను దమ్ముంటే నిరూపించాలి..ఆరోపణలు చేయడం గొప్ప కాదని, వాటిని నిరూపించే దమ్ము ఉండాలన్నారు. మచ్చలేని నాయకుడిపై అహంకార ధోరణి ప్రదర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తమ ఎమ్మెల్యేను కలవడానికి రాష్ట్ర నాయకులు వస్తుంటే అడుగడుగునా పోలీసుల నిర్బంధంతో ఎందుకు అడ్డుకుంటున్నారని.. ఎందుకు అరెస్టులు చేస్తున్నారని ప్రశ్నించారు. తమ ఎమ్మెల్యేను కలవడానికి కూడా పోలీసుల అనుమతి కావాలా అని నిలదీశారు. తాము ఏమైనా గొడవ చేయడానికి వస్తున్నామా..? కొట్టడానికి వస్తున్నామా..? ఈ విధానం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. కామారెడ్డి అభివృద్ధికి పాటుపడాలి. సీఎం రేవంత్ రెడ్డిఇక్కడ పోటీ చేసి ఓడిపోయారని, ఇక్కడ ఎమ్మెల్యే కేవీఆర్ గెలవడాన్ని స్వాగతించి ఇక్కడి అభివృద్ధికి పాటుపడాలని డీకే అరుణ పేర్కొన్నారు. కక్ష సాధింపులతో ప్రొటోకాల్ లేకుండా చేయడం గొప్ప అనిపించుకోదన్నారు. ఎమ్మెల్యే చేసిన ప్రతిపాదనలు మంజూరు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పదేళ్లపాటు అధికారం చలాయించి మరో 30 ఏళ్లు ఉంటామని చెప్పిన వాళ్లు నేడు లేరని, అలా విర్రవీగడం కాకుండా ఉన్నప్పుడే ప్రజలకు ఏం చేశామన్నదే ముఖ్యమన్నారు. ప్రజాతీర్పును గౌరవించాల్సిన బాధ్యత సీఎంపై ఉందన్నారు. అడ్డగోలుగా ఆరోపణలు చేస్తామంటే కుదరదని, ఎదురు దాడికి వచ్చేదాకా చేసుకోకుండా సరిదిద్దుకో వాలని సూచించారు. అవినీతిపరులెవరో.. నీతిపరులెవరో ప్రజలకు తెలుసన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన నాయకుని ఆరోపణలు వెనక్కి తీసుకునేలా చేయాలని, లేదంటే నిరూపించేలా చొరవ తీసుకోవాలన్నారు. లేదంటే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తో పాటు రాష్ట్ర మహిళా నాయకురాలు జిల్లా బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటీఆర్ గడువు పొడగించాలి

## - గడ్డం సంపత్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ కోసం ప్రవేశపెట్టిన ఓటీఆర్ విధానం అప్ డేట్ గడువును పొడగించాలని తెలంగాణ మాదిగ విద్యార్థి ఉద్యమ నాయకుడు గడ్డం సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసే ప్రభుత్వ ఉద్యోగాలకు ఓటీఆర్ లో పొందుపరిచే ధ్రువపత్రాలనే ప్రామాణికంగా తీసుకుంటామని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. గతంలో వన టైం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు ఇప్పుడు ఇతర అదనపు అర్హతలు పొంది ఉంటే వాటిని సైతం కొత్తగా అప్ డేట్ చేసుకోవాలని ఇప్పుడు చేసిన వివరాల ఆదారంగానే టీజీపీఎస్సీ ద్వారా భర్తీ చేసే ఉద్యోగాలకు అర్హులుగా గుర్తిస్తామని తెలిపింది. మరోవైపు కుల ధృవీకరణ, ఇతర సర్టిఫికెట్లను అప్ లోడ్ చేయాలని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. అయితే ఇటీవల ఎస్సీ వర్గీకరణ జరిగిన తరువాత కుల ధృవీక రణలో ఎస్సీ జాబితాలో మూడు గ్రూపులుగా విభజించారు. కుల ధృవీ కరణ సర్టిఫికెట్లు ఈడబ్ల్యుఎస్, క్రిమిలేయర్, నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్లు జారీ చేయడంలోనూ కొంత ఆలస్యం అవుతుంది. అలాగే టీజీపీఎస్సీ వెబ్ సైట్ సాంకేతిక సమస్యల వల్ల సరిగా పని చేయకపోవడం లాంటి కారణా లు ఉత్పన్నం అవుతున్న సందర్భంగా ఈ నెల 25గా ఉన్న ఓటీఆర్ గడువును పొడగించాలన్నారు. కనీసం ఇంకో పదిహేను రోజులు గడువు పొడగించాలని తెలిపారు.

# కామారెడ్డి జిల్లాలో జాబ్ మేళా

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగములు కల్పించేందుకు గాను ఈ నెల 24వ తేదీన మంగళవారం రోజున ఉదయం 10:30 కు నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జాబ్ మేళా నిర్వహించబడుతుందని జిల్లా ఉపాధి కల్పనాధికారి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మొదటి అంతస్తు లో గల 121 రూమ్ నంబర్లు జిల్లా ఉపాధి కల్పనాధి కార్యాలయం నందు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు బజాజ్ అలియాంజ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో ఖాళీలు ఉన్నవని ఆయన తెలిపారు. విద్యాహరతలు ఏదైనా డిగ్రీ చదివిన వారు ఈ ఉద్యోగానికి అర్హులని వయసు 20 నుండి 30 సంవత్సరాల లోపు ఉండవలెనని ఆయన అన్నారు. ఈ ఉద్యోగానికి వేతనము 12 వేల నుండి 15 వేల వరకు ఉంటుందని ఇట్టి ఉద్యోగాలకు ఎంపికకు జాబ్ మేళాలో నిర్వహించబడును. నిరుద్యోగ యువతీ యువకులు అర్హులు ఈ జాబ్ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యేవారు రెండు సెట్ల బయోడేటా తో పాటు విద్యారత సర్టిఫికెట్లు మరియు ఆధార్ కార్డుతో ఫోటోలతో హాజరుకావాలని సూచించారు మరింత సమాచారం కొరకు 8374897054, 630574 3423 అనే ఫోన్ నెంబర్లను సంప్రదించి తగిన సమాచారం తెలుసుకోవలసిందిగా కోరుచున్నారు.

# ప్రజావాణి కి 83 దరఖాస్తులు

## - జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో 83 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన భూ సమస్యలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు కొరకు , ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పేమెంట్ రాలేదని, పంచాయితీ, ఎతీఎశీ, ఎఞశీ తదితర వాటి దరఖాస్తులను స్వీకరించి అర్జీదారుని సమస్యను క్లుప్తంగా పరిశీలించి, పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ గ్రీవెన్స్ లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, సీఈఓ చందర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పాల్గొన్నారు.

# గోర్గల్‌లో రసవత్తరంగా కొనసాగిన కుస్తీ పోటీలు

**సూర్య నిజాంసాగర్ 1-**



మండలంలోని గోర్గల్ గ్రామ శివారు పరిధిలోగల బేడీల మైసమ్మ ఆలయం వద్ద కుస్తీ పోటీలు సోమవారం రసవత్తరంగా కొనసాగాయి. కుస్తీ పోటీల్లో జిల్లా నుండే కాకుండా పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర ల నుండి మల్ల యోధులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కుస్తీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు రూపంలో డబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి దుర్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్జం దుర్గయ్య, గ్రామస్తులు మహేందర్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకిరువైపులా మొక్కలు నాటి సంరక్షించాలి

## - జిల్లా అటవీ శాఖ అధికారిని నికిత

**సూర్య, నాగిరెడ్డిపేట్**



జాతీయ రహదారి విస్తరణలో భాగంగా అటవీ శాఖ పరిధిలో తొలగించిన చెట్ల స్థానంలో నూతనంగా చెట్లను నాటి సంరక్షించాలని జిల్లా ఆటవిశాఖ అధికారిని నికిత మెదక్ - ఎల్లారెడ్డి జాతీయ రహదారి నిర్మాణ పనుల గుత్తేదారుకు సూచించారు. సోమవారం ఆమె నాగిరెడ్డిపేట్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో గల బంజారా నుండి తాండూర్ గేటు మధ్యలో గల అటవీ శాఖ పరిధిలోని చెట్లను, మొక్కలను తనిఖీ చేసి పరిశీలించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డు కిరువైపులా తొలగించిన చెట్ల స్థానంలో నూతనంగా చెట్లను నాటించాలని, భారీ చెట్ల కొమ్మలను మాత్రమే నరికివేసి మొదలు భాగాన్ని వేరే ఖాళీ స్థలంలో నాటించాలని సంబంధిత గుత్తేదారుకు సూచించారు. అనంతరం తాండూర్ గేటు సమీపంలో నాగిరెడ్డిపేట్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించి హర్షం వ్యక్తం చేసినట్లు, అటవీ శాఖ అధికారులు సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేసినట్లు స్థానిక ఎఫ్ ఆర్ వో వాసుదేవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వాసుదేవ్, డిప్యూటీ ఎఫ్ఆర్వో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.